# పోలింగ్ ప్రశాంతం



జగదేవ్‌పూర్ : గొల్లపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న యువకులతో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, నవంబర్ 30 : గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. తెల్లవారుజామున 5.30 గంటలకు అధికారులు మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. గజ్వేల్, జగదేవ్‌పూర్, వర్గల్, ములుగు, మర్కూక్, కొండపాక, కుకునూర్‌పల్లి, తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లోని అన్ని గ్రామ పంచాయతీల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీల్లో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగిసింది. వర్గల్ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రం వద్ద ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడంతో పోలీసులు అక్కడి నుంచి ఇరువురిని పంపించారు. గజ్వేల్ అసెంబ్లీ పరిధిలో 321 పోలింగ్ కేంద్రాలకు 30 రూట్లను ఏర్పాటు చేసిన అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడంతోపాటు పోలింగ్ కేంద్రాల వద్దకు ఇతరులను అనుమతించలేదు. గజ్వేల్ అసెంబ్లీ పరిధిలో 2,74,654 మంది ఓటర్లున్నారు. ఉదయం 9 గంటల వరకు 11.03 శాతం, 11 గంటల వరకు 24.98 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 42.54 శాతం, 3 గంటల వరకు 62.35 శాతం, సాయంత్రం 5 గంటల వరకు 76.17 శాతం పోలింగ్ నమోదైంది. గజ్వేల్‌లో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మండల పరిధిలోని బూరుగుపల్లిలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అహ్మదీపూర్‌లో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌తోపాటు ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



గజ్వేల్ : క్యాసారంలో ఓటు వేసిన గ్రామస్తులు



గజ్వేల్ : ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఎర్రవల్లిలో ఓటు వేసేందుకు లైన్‌లో నిలబడ్డ ఓటర్లు



గజ్వేల్ : సింగాటంలో ఓటు వేసిన గ్రామస్తులు, చిత్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు



గజ్వేల్ అర్బన్ : పట్టంలోని 10వ వార్డులో క్యూలో నిలబడ్డ ఓటర్లు



ములుగులో ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులుతీరిన ఓటర్లు



గజ్వేల్ అర్బన్ : ప్రజ్ఞాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న దక్కన్ కమ్యూనిటీ అకాడమీ వ్యవస్థాపక చైర్మన్ వేదకుమార్, కౌన్సిలర్ దుర్గాప్రసాద్ తదితరులు



గజ్వేల్ అర్బన్ : లక్ష్మాపూర్‌లో ఓటు వేయడానికి వస్తున్న వృద్ధురాలికి సాయం చేస్తున్న సర్పంచ్ కొలిచెల్మి స్వామి



గజ్వేల్ : కుకునూర్‌పల్లిలో వీల్ చైర్‌పై వచ్చి ఓటు వేసిన వృద్ధురాలు



జగదేవ్‌పూర్ : చాట్లపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న యువకులతో భూంరెడ్డి



జగదేవ్‌పూర్ : ఓటు వేసేందుకు వస్తున్న చిన్నకిష్టాపూర్ గ్రామస్తులు



మర్కూక్ : వర్ధరాజ్‌పూర్‌లో తొలిసారి ఓటు వేసిన యువతులు



గజ్వేల్ అర్బన్ : కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ సంతోష్



ములుగు : బస్వాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీటీసీ జయమ్మా అర్జున్‌గౌడ్ దంపతులు



దుద్దెడలో ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు



కొండపాకలో ఓటు హక్కును వినియోగించుకున్న అనంతుల ప్రశాంత్, జడ్పీటీసీ అశ్విని



కుకునూరుపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న కోల సద్గుణారవీందర్